RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 301 పేజీలు : 6 వెల: రూ : 2 గురువారం , 21 - మార్చి 2024

# తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం..



## సీఎం రేవంత్‌తో ప్రత్యేక భేటీ

హైదరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ , మార్చి 20: తెలంగాణ ఇంఛార్జి గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం (మార్చి 20) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ లోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర సీఎస్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రస్తుత ఝూర%ంంగ్ గవర్నర్‌గా కొనసాగుతోన్న రాథకృష్ణన్ నేటి నుంచి తెలంగాణకు ఇంఛార్జి గవర్నర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. తమిళిసై ఇటీవల తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రపత్రి ద్రౌపది ముర్ము ఆయనను నూతన ఇంఛార్జి గవర్నర్‌గా నియమించారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్తో రాధాకృష్ణన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాలు, రాష్ట్ర స్థితిగతులపై నూతన గవర్నర్ రాధాకృష్ణన్‌కు సీఎం రేవంత్ వివరించారు.కాగా రాధాకృష్ణన్ తమిళనాడు బీజేపీలో సీనియర్ నేత. గతంలో ఆ రాష్ట్రానికి బీజేపీ చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా పలు కీలక పదవుల్లో పనిచేశారు. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి 2 సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఆయన ఝూర%ంండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఝూర%ంంగ్‌తోపాటు తెలంగాణ ఇంఛార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని మంగళవారం (మార్చి 20) రాష్ట్రపతి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. కాగా తెలంగాణకు గవర్నర్లుగా పనిచేసిన %జుజా% నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు సీపీ రాధాకృష్ణన్ ఈ ముగ్గురూ తమిళనాడుకు చెందిన వారే కావడం విశేషం.

# లోక్‌సభ తొలి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ




ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో ఇవాల్టి నుంచే నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కానుంది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు.బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల ప్రక్రియ సంపూర్ణంగా ముగియనుంది.తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్రల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ రాష్ట్రాల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు ప్రయత్నిస్తాం..



ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో సంభాషించారు. భారత్–ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, కాల్పుల విరమణపై చర్చించినట్లు ప్రధాని సోషల్ మీడియా ద్వారా తెలిపారు. రష్యాతో రెండేళ్లకుపైగా కొనసాగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. 'శాంతి కోసం అన్ని ప్రయత్నాలకు భారతదేశం కట్టుబడి ఉంది. ఇరుదేశాల మధ్య శాంతియుత పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. చర్చలు, దౌత్య మార్గాల్లో యుద్ధం ముగింపునకు ప్రయత్నిస్తామని జెలెన్‌స్కీకి మోదీ చెప్పారు. అదే సమయంలో ఉక్రెయిన్‌కు మానవతా సహాయాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ విషయం సైతం రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చెప్పినట్లు తెలిపారు. అయితే, ఉక్రెయిన్‌కు భారత్ అందిస్తున్న మానవతా సాయాన్ని జెలెన్‌స్కీ ప్రశంసించారు. వివిధ అంశాల్లో ఇరు దేశాలు ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరో వైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఐదోసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. భారత్–రష్యా మధ్య ద్వైపాక్షిక, వ్యూహాత్మక బంధాలను రాబోయే రోజుల్లో మరింత బలోపేతం చేసేందుకు అంగీకరించినట్లు మోదీ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో నెలకొన్న పరిస్థితులు, పలు అంతర్జాతీయ అంశాలపైనా నేతలతో చర్చించినట్లు విదేశాంగ శాఖ పేర్కొన్నారు.

## ఈదురుగాలులు, వడగండ్ల వానలు..



**రూ.100 కోట్ల విలువైన పంట నష్టం**

హైదరాబాద్, మార్చి 19 (వాస్తవ తెలంగాణ న్యూస్): ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతులను అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి మొదలైన ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన అకాల వర్షాలు 50 వేల ఎకరాల్లో పంటలను ధ్వంసం చేశాయి. ధ్వంసమైన పంటల విలువ రూ.100 కోట్లకుపైగా ఉంటుందని వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. బలమైన ఈదురు గాలులతో వరి పైరు, మొక్కజొన్న నేలకొరుగుతుంటే.. వడగండ్లతో వరి గొలుసులు, మామిడి పూత, కాయలు రాలిపోతున్నాయి. ఓ వైపు కరువు, మరోవైపు వడగండ్లతో రైతులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంటలను కాపాడుకునే దిక్కులేక రోదిస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై వ్యవసాయశాఖ ఆరా తీసింది.శనివారం నుంచి సోమవారం వరకు కురిసిన వానలకు సుమారు 50 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు ప్రాథమికంగా అంచనా వేసినట్టు తెలిసింది. మంగళవారం కూడా సిద్దిపేట, సిరిసిల్లతోపాటు ఇతర జిల్లాల్లోనూ భారీగా వడగండ్ల వానలు పడ్డాయి. పంట నష్టం మరింత పెరిగే అవకాశం ఉన్నది. ముఖ్యంగా నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీగా పంటలు దెబ్బతిన్నట్టు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. దెబ్బతిన్న పంటల్లో వరి 30 వేల ఎకరాలు ఉండగా మామిడి, ఇతర కూరగాయలు, ఉద్యాన పంటలు కలిపి మరో 20 వేల ఎకరాల వరకు ఉండొచ్చని అంచనా వేశారు. ఇక 50 వేల ఎకరాల్లో పంట నష్టం జరగ్గా.. దీని విలువ రూ.100 కోట్లకుపైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. వరి, మక్కజొన్న, ఇతర ఉద్యాన పంటలకు రైతులు పెట్టిన పెట్టుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేశారు.

# హైలైట్స్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ బహిష్కృత నేత..



**ఆహ్వానించిన అగ్ర నాయకత్వం**

న్యూఢిల్లీ : బీఎస్పీ బహిష్కృత నేత, లోక్‌సభ ఎంపీ డానీష్ అలీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ అగ్ర నాయకత్వం సమక్షంలో డానీష్ అలీ హస్తం పార్టీలో చేరారు. డానీష్ అలీకి ఏఐసీసీ నాయకుడు అవినాష్ పాండే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డానీష్ అలీ మాట్లాడుతూ.. దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. విభజన శక్తులపై పోరాడాలంటే మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలన్నారు. విభజన శక్తులకు వ్యతిరేకంగా పోరాడే శక్తులను ఏకతాటిపైకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నాను అని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు గతేడాది డానీష్ అలీని బీఎస్పీ సస్పెండ్ చేసింది. ప్రస్తుతం డానీష్ యూపీలోని అమ్రోహా నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున అలీ పోటీ చేయనున్నారు.

## నీట్ పీజీ షెడ్యూల్‌ను సరవరించిన మెడికల్ కమిషన్..!




సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఏడు విడుతల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఎన్నికల నేపథ్యంలో నేషనల్ మెడికల్ కమిషన్ (%చీవీజ%) నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ (%చీజుజుౡ+% 2024) పరీక్షల షెడ్యూల్‌ను సవరించింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్, మెడికల్ కౌన్సెలింగ్ కమిటీతో నేషనల్ మెడికల్ కమిషన్, డైరెక్టరేట్ జనరల్ ఫర్ హెల్త్ సైన్సెస్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఫర్ మెడికల్ సైన్సెస్ నిర్వహించిన సమావేశంలో పరీక్షల షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకున్నారు. కమిషన్ ఇప్పుడు నీట్ పీజీ 2024 పరీక్షను జూన్ 23న నిర్వహించనున్నట్లు తెలిపింది.ఏప్రిల్ 19 నుంచి జూన్ ఒకటి వరకు ఏడు దశల్లో సాధారణ ఎన్నికలను నిర్వహించి, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపడతామని ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. సవరించిన షెడ్యూల్ ప్రకారం, నీట్‌పీజీ ఫలితాలు జూలై 15న ప్రకటించనున్నారు. అడ్మిషన్ల కోసం ఆగస్టు 5 నుంచి 15 మధ్య కౌన్సెలింగ్ జరుగుతుంది. కటాఫ్ తేదీ ఆగస్టు 15న ముగుస్తుంది. కొత్త సంవత్సరం అకడమిక్ సెషన్ సెప్టెంబర్ 16న ప్రారంభమవుతుంది. విద్యార్థులు కళాశాల్లో చేరేందుకు అక్టోబర్ 21 వరకు అవకాశం ఉంటుంది. నీట్ పీజీ ఇంతకు ముందు జూలై 7న నిర్వహించాలని నిర్ణయించారు. అంతకు ముందు మార్చి 3న నిర్వహించనున్నట్లు గతంలోనే ప్రకటించి ఆ తర్వాత షెడ్యూల్‌ను సవరించింది. తాజాగా మరోసారి షెడ్యూల్‌ను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నది.

## ఆసుపత్రిలో చేరిన సద్గురు జగ్గీ వాసుదేవ్..!



**బ్రెయిన్ సర్జరీ చేసిన ఢిల్లీ అపోలో వైద్యులు**

ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆసుపత్రిలో చేరారు. ఆయన ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో మెదడు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ నెల 17న మెదడులో భారీ వాపు, రక్తస్రావం కావడంతో వెంటనే ఆయనను అపోలో ఆసుపత్రిలో చేరారు. అదే రోజు వైద్యుల బృందం ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించింది.మరో వైపు ఆయన ఆరోగ్య పరిస్థితిపై అపోలో ఆసుపత్రి హెల్త్ బులిటెన్ విడుదల చేసింది.

# చిలుకా నగర్ చౌరస్తాలో ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు





**-చిలుకా నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో**

**చిలుకానగర్, మార్చి 20( వాస్తవ తెలంగాణ ):** చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు గొంగులూరి శ్రీనివాస్ శర్మ, గోనె అంజయ్య, భరత్ రెడ్డి పాల్గొన్ని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ పోరుబిడ్డ తెలంగాణ ఉద్యమసారథి పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యమ నాయకుడు ఈటెల రాజేందర్ తెలంగాణ సాధన తర్వాత రాష్ట్ర మంత్రిగా ప్రజలకు ఎంతోసేవ చేశారని కరోనా కష్టకాలంలో కూడా తన సేవలు అందించారని ఇప్పుడు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మన మల్కాజిగిరి నుంచి ఒక సైనికుడిని పార్లమెంటులో ప్రశ్నించే గోంతుకను పంపిద్దాం అని ఈటెల రాజేందర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు యువ మోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, ఓబిసి మోర్చా అధ్యక్షులు గొట్టి ముక్కల ప్రదీప్ కుమార్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్, ఫీల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు కొట్టం ఉపేందర్ రెడ్డి, అశ్విన్ కుమార్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రభావతి, నక్కబోయిన కేశవులు, ఆరగంటి రాజేష్, అజయ్ గుప్తా, సంపతి సుదర్శన్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, అభినయ్, నిఖిల్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు




# శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం భుమిపూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





కాప్రా, మార్చి 20 ( వాస్తవ తెలంగాణ ): కాప్రా తిరుమల శివపురి కాలనీ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం లో భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భుమిపూజ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రావు ,సుమన్ యాగంటి ,రాంగోపాల్ రెడ్డి ,రాజ బురడి ,గణేష్ గిరి ,రేవంత్ రాగం ,బిట్ల రమేష్ ,సుజిత్ బిల్లం ,సురేష్ భలేరావు , ,వెంకటి రవి కుమార్ ,బాల భాస్కర్ రావు ,యోగానంద్ ,నాగేంద్రనాధ్ తదితరులు పాల్గోన్నారు.

# సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, మార్చి 20( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా సామ్రాజ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రామంతపూర్ లో అసాంఘిక కార్యక్రమాలు అరికట్టాలి: కార్పొరేటర్ బండారు శ్రీవాణి




రామంతపూర్, మార్చి 20( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ లోని బాగయత్ , చిన్న చెరువు ప్రాంతం మరియు బాగాయాత్ డీమార్ట్ ప్రాంతం లలో జరుగుతున్న అసాంఘిక, సంఘ విద్రోహ కార్యక్రమాలు గంజాయి సేవించడం, మందు తాగడం, యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవడం, కన్నవారికి బాధ పెట్టడం, అక్కడ వాకింగ్ వచ్చే వారిని బెదిరించడం, చిన్న వయసులోనే పలు రోగాల బారిన పడి చనిపోవడం, వీటిని అరికట్టాలని బుధవారం రామంతపూర్ కార్పొరేటర్ లిబండారు శ్రీవాణి వెంకట్రావు మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణి కి కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎసిపి చక్రపాణి స్పందిస్తూ జరుగుతున్న కార్యక్రమాలన్నీ వెంటనే పోలీస్ పెట్రోలింగ్ పెంచి వాటిని అరికడదామని, దానిపై ఒక అవగాహన సదస్సు పెట్టి పిల్లలను మార్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, సంకూరి కుమారస్వామి,ఏలే నరేందర్, సంగి స్వామి యాదవ్, కంద కట్ల దయానంద రెడ్డి, తాటి కంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మార్చి 20( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా సామ్రాజ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్యం శ్రీనివాస్ ,ఆకుల మహేందర్ ,కిషోర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



హబ్సిగూడ, మార్చి 20 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి జనహృదయనేత ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా శామీర్ పేట్ లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి హబ్సిగూడ బిజెపి శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు బొమ్మ గోని రఘుపతి గౌడ్ ,హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి ,కుంభం శ్రీనివాస్, కట్ట భాస్కర్ ,ఆలే నరేందర్, తాటికంటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు,

# ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**- ఈటెల రాజేందర్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం సాయికిరణ్**

రామంతపూర్, మార్చి 20( వాస్తవ తెలంగాణ ):భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్





జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్నారు. గడ్డం సాయికిరణ్ ఈటెల రాజేందర్ నివాసానికి వెళ్లి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ పోరుబిడ్డ తెలంగాణ ఉద్యమసారథి పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యమ నాయకుడు ఈటెల రాజేందర్ తెలంగాణ సాధన తర్వాత రాష్ట్ర మంత్రిగా ప్రజలకు ఎంతోసేవ చేశారని కరోనా కష్టకాలంలో కూడా తన సేవలు అందించారని ఇప్పుడు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మన మల్కాజిగిరి నుంచి ఒక సైనికుడిని పార్లమెంటులో ప్రశ్నించే గోంతుకను పంపిద్దాం అని ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ రామంతపూర్ ఉప్పల్ నాచారం తోపాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ :పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, మార్చి 20( వాస్తవ తెలంగాణ ): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు. ఉప్పల్లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటున్నారు.

# నేడు తెలుగుదేశం పరిచయ వేదిక

ఉదయగిరి మార్చి 20 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని చెంచు రామయ్య నగర్ లో గురువారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వ కార్యదర్శి పొన్నె బోయిన చంచల బాబు యాదవ్ , మాజీ మండల పరిషత్ అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి సభా వేదికను బుధవారం సాయంత్రం పరిశీలించారు. నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కార్యకర్తలతో అభిమానులతో సమావేశమయ్యే ఈ కార్యక్రమానికి భారీగా జన సమీకరణ లక్ష్యంగా పెట్టుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు పనిచేస్తున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ



నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బయన్న పిలుపునిచ్చారు. వీరితోపాటు మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి కూడా ఉన్నారు.

# కర్మ ఎలా ఉంటుందో చదవండి స్టోరీ.

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : కృష్ణుడు కంసుని సంహరించిన వెంటనే తన తల్లిదండ్రులైన వసుదేవుడు దేవకి లను చూడటానికి, చూచి వారిని కారాగారం నుండి విముక్తి కలిగిద్దామని వారిని ఉంచిన కారాగారానికి వెళ్ళాడు దేవకీమాత కృష్ణుని చూసిన వెంటనే 'నాయనా! నీవే పరమాత్మవి కదా. నీకు ఎన్నో దైవిక శక్తులు ఉంటాయి. అయినా నువ్వు ఎందుకు 14 సంవత్సరాలు ఆగావు కంసుని సంహరించడానికి, కారాగారం నుంచి మమ్మల్ని విడిపించడానికి ' అని అడిగింది. అప్పుడు కృష్ణుడు ఇలా అన్నాడు 'అమ్మా! నన్ను క్షమించు. నీవు నన్ను 14 ఏళ్ళు అరణ్యవాసం చేయ-మని అడవులకు ఎందుకు పంపావు నా గత జన్మలో?' అన్నాడు చిరునవ్వు తో! దేవకి ఆశ్చర్య చకితురాలయింది, 'కృష్ణా ఇది ఎలా సాధ్యము? ఎందుకు ఇలా అంటున్నావు?' అని అడిగింది. కృష్ణుడు అన్నాడు, 'అమ్మా! గత జన్మ గురించి నీకు ఏదీ జ్ఞాపకం ఉండదు. కానీ నీవు గత జన్మలో కైకేయివి. నీ భర్త దశరథుడు.' లిదేవకి మరింతగా ఆశ్చర్యపడి కు తూ హా ల ం గా అడిగింది 'అయితే మరి కౌసల్య ఎవరు ఈ జన్మలో? అని కృష్ణుడు ఇలా అన్నాడు,'ఇంకెవరు? యశోద మాత! 14 సంవత్సరాలు తల్లి ప్రేమకు ఆమెని దూరం చేశావు గత జన్మలో. అది ఈ జన్మలో ఆమె తిరిగి పొందగలిగింది.' లిఎంతటి వారైనా కర్మ



ఫలాలను అనుభవించక తప్పదు. భగవద్భక్తులైనా వాటి నుంచి తప్పించుకోలేరు బాలయ్య వాస్తవ తెలంగాణ రిపోర్టర్ ఉదయగిరి

# కర్మ ఎలా ఉంటుందో చదవండి స్టోరీ.

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : కృష్ణుడు కంసుని సంహరించిన వెంటనే తన తల్లిదండ్రులైన వసుదేవుడు దేవకి లను చూడటానికి, చూచి వారిని కారాగారం నుండి విముక్తి కలిగిద్దామని వారిని ఉంచిన కారాగారానికి వెళ్ళాడు దేవకీమాత కృష్ణుని చూసిన వెంటనే 'నాయనా! నీవే పరమాత్మవి కదా. నీకు ఎన్నో దైవిక శక్తులు ఉంటాయి. అయినా నువ్వు ఎందుకు 14 సంవత్సరాలు ఆగావు కంసుని సంహరించడానికి, కారాగారం నుంచి మమ్మల్ని విడిపించడానికి ' అని అడిగింది. అప్పుడు కృష్ణుడు ఇలా అన్నాడు 'అమ్మా! నన్ను క్షమించు. నీవు నన్ను 14 ఏళ్ళు అరణ్యవాసం చేయ-మని అడవులకు ఎందుకు పంపావు నా గత జన్మలో?' అన్నాడు చిరునవ్వు తో! దేవకి ఆశ్చర్య చకితురాలయింది, 'కృష్ణా ఇది ఎలా సాధ్యము? ఎందుకు ఇలా అంటున్నావు?' అని అడిగింది. కృష్ణుడు అన్నాడు, 'అమ్మా! గత జన్మ గురించి నీకు ఏదీ జ్ఞాపకం ఉండదు. కానీ నీవు గత జన్మలో కైకేయివి. నీ భర్త దశరథుడు.' లిదేవకి మరింతగా ఆశ్చర్యపడి కుతూహలంగా అడిగింది 'అయితే మరి కౌసల్య ఎవరు ఈ జన్మలో? అని కృష్ణుడు ఇలా



అన్నాడు,'ఇంకెవరు? యశోద మాత! 14 సంవత్సరాలు తల్లి ప్రేమకు ఆమెని దూరం చేశావు గత జన్మలో. అది ఈ జన్మలో ఆమె తిరిగి పొందగలిగింది.' లిఎంతటి వారైనా కర్మ ఫలాలను అనుభవించక తప్పదు. భగవద్భక్తులైనా వాటి నుంచి తప్పించుకోలేరు బాలయ్య వాస్తవ తెలంగాణ రిపోర్టర్ ఉదయగిరి

# 2000 కీ చైన్స్ అందజేసిన నందమూరి అభిమానులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారి వెంటే మేమంతా నందమూరి బాలకృష్ణ అభిమానులు వింజమూరు మండల కేంద్ర పరిధిలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు మరియు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.బి.కె సేవా సమితి అధ్యక్షులు కర్నాటి కొండలరావు ఆధ్వర్యంలో బాలకృష్ణ అభిమానులు ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ మనోజ్ హరీష్, ల ద్వారా వచ్చిన తెలుగుదేశం పార్టీ సింబల్ సైకిల్ గుర్తు 2000 కీ చైన్లను శ్రీ కాకర్ల సురేష్ గారికి దుత్తలూరు తెలుగు యువత అధ్యక్షులు పాముల మహేష్ సమక్షంలోఅందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు కి చైన్లను అందజేయాలని తెలిపారు. కాకర్ల సురేష్ గెలుపుకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తెలుగుదేశం



విజయమే మా అజెండా అన్నారు.

# అపోహలు వద్దు కార్యకర్తలకు అండగా ఉంటా మా గేట్లు ఎప్పుడు తెరిచే ఉంటాయి.





**టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు అపోహలను నమ్మవద్దు కోవూరు నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుని నడుచుకుంటా వారి ఆపదే న బాధ అని భావిస్తా నని టిడిపి,బిజెపి జనసేన పార్టీ ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం కోవూరు నియోజకవర్గ పరిధిలోని నార్తు రాజుపాలెం లోని పిఎస్ఆర్ కల్యాణ మండపంలో పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీ అభ్యర్థి అయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పొలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి గత 20సంవత్సరాల నుండి కార్యకర్తలను ఏ విదంగా కాపాడుకన్నారో అంతకుమించి వారిని కాపాడుతామని కార్యాకర్తలకు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి బీద రవిచంద్ర మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గానికి గ్రహం పట్టిన నల్లత్రాచు నల్లపు రెడ్డి అని ఒక్క ఓటుతో తరిమివేయాలన్నారు నియోజకవర్గాన్ని అన్ని రకాల పదహేను వందల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారన్నారు రాజకీయ సమీకరణాల దృశ్య పార్టీ అధిష్టానం వర్గం ఇంచార్జ్ గా ఉన్న దినేష్ రెడ్డి కి నచ్చజెప్పి మహిళా అభ్యర్థి అయినా ప్రజా సేవకురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఇవ్వటం జరిగిందన్నారు నియోజకవర్గ ఇంచార్జ్ దినేష్ రెడ్డి అయన తండ్రి మాజీ శా-సనసభ్యులు పొలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చంద్రబాబు ఒక్కమాట చెప్పడంతో మేము ఇరువురము ఎ లాంటి అపోహలకు తావు ఇవ్వకుండా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని గెలిపించు కుంటామని చెప్పడం హర్షనీయమన్నారు.నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ఈ నియోజకర్గానికి సూపరిచితురాలునని నియోజకవర్గంలోని సమస్యలన్నీ నాకు తెలుసునని పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ఇంచార్జ్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ సిట్టింగ్ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నివిధాలా దోచుకొని అక్రమ సంపాదన కూడగట్టుకున్నరన్నారు గత ఐదు సంవత్సరాల నుండి తమపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసారన్నారు అయినా భయపడ కుండా కార్యకర్తలు కు అండగా నిలిచామన్నారు మాజీ శాసనసభ్యులు పొలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అపోహలు మనసులో పెట్టుకోకుండా అసెంబ్లీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించుకొని తీరుతామణి అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాజీ శాసనమండలి సభ్యులు బొదాటి రాదయ్యతోపాటు నియోజకవర్గంలోని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గం లోని మండల కన్వీనర్ లు క్లస్టర్ ఇంచార్జ్ లు తో పాటు వేల సంఖ్యలో కార్యకర్త లు పాల్గొన్నారు.

# అడుగడుగునా నిర్లక్ష్యం సిబ్బంది తీరుపై రోగుల అసహనం

ఉదయగిరి మార్చి 20 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో ఎన్నడూ ఎప్పుడు వైద్యశాల చరిత్రలో లేని విధంగా వైద్యులు అందరూ ఉన్నారు. రోగులకు మంచి వైద్య సేవలు అందించడంతోపాటు సమస్యాత్మక ఆపరేషన్లు కూడా నిర్వహించి శభాష్ అనిపించుకుంటున్నారు. అయితే వైద్యశాలలోని సిబ్బంది మాత్రం రోగుల పట్ల అడుగడుగునా నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ రోగులను ఇబ్బంది పెడుతువుండటం తో సిబ్బంది పట్ల రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రకాల రోగాలకు పది రోజులుకోర్సు తీసుకోవాల్సి ఉంటుంది. వైద్యులు ఒక నిర్ణీత సమయానికి ఇంజక్షన్ వేయించుకోండి అని రోగులకు చెప్పిన తర్వాత ప్రతిరోజు రోగులు వచ్చి అదే సమయానికి ఇంజక్షన్ వేయించుకునే పరిస్థితి ఉంటుంది. కానీ అక్కడ ఉన్న సిబ్బంది పట్టించుకోకపోవడంతో డాక్టర్ చెప్పిన సమయం దాటిపోతుంది అంటూ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అలర్జీ కోసం వెళ్ళిన పేషెంట్ కు అవిల్ ఇంజక్షన్ వేయాల్సిందిగా డాక్టర్ రాసిస్తే రేబిస్ ఇంజక్షన్లు మూడు రోజులు వేసిన ఘనత కూడా వైద్యశాల సిబ్బందికే దక్కింది. ప్రజల కోసం ప్రభుత్వ కొలువులు చేస్తూ ప్రజాధనాన్ని వేతనాలుగా స్వీకరిస్తూ ఆ ప్రజల పట్ల చిన్నచూపు చూస్తున్న ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల సిబ్బందిపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం వైద్యశాలలో ఉన్న అందరూ డాక్టర్లు యువకులే... ఎప్పుడూ రోగులకు అందుబాటులో ఉండే వైద్యులే... కానీ దేవుడు వరమిచ్చినా పూజారి



కరుణించాలి అన్న చందంగా సిబ్బంది తయారయింది. రోగులు వెళ్లి ఎదురుగా కూర్చున్నప్పటికీ కబుర్లు చెప్పుకుంటూ ఫోన్లు చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారే కానీ డాక్టర్ గది నుంచి బయటకు వచ్చిన రోగిని వెంటనే చికిత్స అందించి పంపించాలి అన్న ధ్యాస లేకుండా పోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఉదయగిరి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాల ఒకటే కావటం పేద ప్రాంతం కావడంతో రోజుకు సగటున 200 పైచిలుకు ఓపి నమోదు అవుతూ ఉంటుంది. ఇప్పుడు ఉన్న వైద్యులకు సిబ్బంది కూడా సహకారం అందిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో బాగుంటుందని సిబ్బందిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు కోర-ుతున్నారు.

# మీ విజయానికి మేము వీర సైనికులం

ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తో జనసైనికులు ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ విజయానికి వానర సైనికులుగా పనిచేసి విజయానికి పూర్తి గా సహాయ సహకారాలు అందిస్తామని, జనసేన నాయకులు ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారితో తెలిపారు వింజవ-ూరు మండల కేంద్రమైన బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉదయగిరి నియోజకవర్గంలోని ముఖ్యమైన జనసైనికులు కాకర్ల సురేష్ ని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. మీరు ఏ బాధ్యతలు అప్పగించిన చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కష్టపడి పని చేసి మిమ్మల్ని గెలిపించుకొని ఎన్డీఏ ప్రభుత్వాన్ని తీసుకొస్తామన్నారు.ఎన్నికల తర్వాత కూడా మీ వెంటే నడుస్తామన్నారు. తెలుగుదేశం బిజెపి నాయకులతో కలిసి జనసేన నాయకులు పనిచేయాలన్నారు, అదేవిధంగా వ్యక్తిగత విషయాలను పక్కనపెట్టి పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని కాకర్ల సురేష్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తేనే అందరి భవిష్యత్తు బాగుంటుందని, అలా జరగకపోతే అందరు భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్



గా తయారైందని, మరోసారి అవకాశం ఇస్తే ఆంధ్రనుఅమ్మేస్తారన్నారు. పేరుపేరున అందరిని కాకర్ల సురేష్ పలకరించారు. మంగళవారం కాకర్ల సురేష్ కలిసిన వారిలో జనసేన జిల్లా కార్యదర్శి ఆలూరి రవీంద్ర వింజమూరు మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ సీతారాంపురం మండల అధ్యక్షులు పాలిశెట్టి శ్రీనివాసులు ఉదయగిరి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి కలిగిరి ముఖ్య నాయకులు పసుపులేటి తిరుపతయ్య వెలుగోటి సురేష్ నీలి ఓబులయ్య కోసురి సురేష్ కొండపల్లి రమేష్ కందవరపు మహేష్ కృష్ణ ఇమ్రాన్ పాపిశెట్టి పవన్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి పనివేళలు మార్పు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వేసవికాలం మొదలైనందున సింగనపల్లి ఉపాధి హామీ కూలీ పనుల వేళలు మార్పు చేశామని ఉదయగిరి ఏపీవో శ్రీనివాసరావు వెల్లడించారు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు మార్పు చేసినట్లు చెప్పారు పని ప్రదేశంలో నీడకు పట్టలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అన్ని వర్క్ సైట్లలో కూలీలకు వసతులు కల్పించామన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు



# పుట్టుపల్లిలో వెలసియున్న శివుని గుడికి శ్లాబ్ నిర్మాణం

చేజర్ల మార్చి 20 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : మండలంలోని పుట్టుపల్లి గ్రామంలో పురాతన కాలం నుంచి ఉన్న శివుని విగ్రహానికి గ్రామస్తులుట ప్రతిరోజు పూజలు చేస్తూ అలాగే ప్రతియేటా అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలు జరుపుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అయితే చాలా సంవత్సరాలుగా ఆ శివయ్య ఉండేందుకు గ్రామ నాయకులు పైనంపురం చంద్రశేఖర్ మరియు బీమవరం తిరుపాలు నాగయ్య యల్లంటి పెద్ద నాగయ్య వారి అధ్వర్యంలో అక్కడ వెలసియున్న ఈశ్వరుడు తలపై గంగమ్మ ఉన్నట్లు ఆయన కొలువై ఉండేందుకు ఆలయ నిర్మాణం చేయటం జరిగినది. బుధవారం ఆలయ శ్లాబ్ నిర్మాణంలో భాగంగా వేయడం జరిగినది.ఎన్నో ఏళ్లుగా శివయ్య విగ్రహం చుట్టూ గుడి నిర్మాణం లేకపోవడంతో నిత్యం పూజలు అందుకుంటున్న ఆ శివయ్యకు నీడ దొరికిందని అక్కడ ఉన్న గ్రామస్తులందరూ మరియు శివ భక్తులు



సంతోషంతో వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.




# సరస్వతి దేవి అనుగ్రహం విద్యార్థులు అందరికీ ఉండాలి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల సురేష్ సరస్వతి దేవి అనుగ్రహం విద్యార్థులందరికీ ఉండాలని ఎలాంటి భయం బిడియం లేకుండా పదో తరగతి పరీక్షలు చక్కగా రాయాలని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మార్చి, ఏప్రిల్ నెల పరీక్ష కాలమని విద్యార్థులు చక్కగా చదువుకొని వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు గురువు దైవం ఆశీస్సులు తీసుకొని పరీక్ష సమయం కంటే పరీక్షా కేంద్రానికి చేరుకొని మొదటిగా హాల్ టికెట్ నెంబర్ ను జవాబు పేపరుపై వేసి ఒకటికి రెండు తూర్లు చూసుకోవాలన్నారు. ఎలాంటి భయం లేకుండా చక్కగా పరీక్ష రాయాలని ఆ సరస్వతి దేవి ఆశీస్సులు అందరికీ ఉండాలని కాకర్ల సురేష్ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు

# మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న ఆనాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని దీనికి కృతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం.

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. రాజేంద్ర నగర్ లోని రంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి దాయనంద్ గుప్తా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి , శ్రీ ప్రకాష్ గౌడ్ కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ అంజయ్య యాదవ్ ,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి యువ నేతలు కార్తీక్ రెడ్డి కాసాని వీరేష్ ముదిరాజ్ తో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు



చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహుస్తామన్నారు.పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.




# ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :ధరణి పెండింగ్ దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాసిల్దార్ క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలించిన తర్వాత వెంటనే ఆర్డీవో కలెక్టరేట్ పంపించాలని చెప్పారు దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాసిల్దార్లు వెంటనే అమలుపరిచి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు

# కూకట్ పల్లి లో ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి లో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ 60వ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా ఈటల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భారీ కేక్ ను కట్ చేశారు. ఈటల రాజేందర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, మల్కాజిగిరి ఎంపీ గెలుపొంది కేంద్ర మంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈటల రాజేందర్ ని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కలిసి పని చేయాలని సూచించారు. అనంతరం నియోజకవర్గం వ్యాప్తంగా అన్నదానం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# భవిష్యత్తు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుంది : బండి రమేష్.

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కాముని చెరువు కబ్జా పెట్టి కోట్లు సంపాదించారు అన్యాయాలను అక్రమాలను సహించదు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభిస్తూ బాలాజీ నగర్ డివిజన్ కైతలపూర్, కాముని చెరువు, సేవాలాల్ నగర్, రాఘవేంద్ర సొసైటీ బస్తీలో సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమం పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ బస్తీలో ఉన్న అనేక సమస్యలు బస్తీ అధ్యక్షులు తమకు తెలియచేశారని స్కూల్ సమస్యలు, అంగన్వాడీ కేంద్రం సమస్యలు, నీటి సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లమని విజ్ఞప్తి చేసారని, వీటన్నిటిని త్వరలో పరిష్కరిస్తామని, భవిష్యత్ మీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో కాముని చెరువుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని అప్పుడు ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేశామని, ఇప్పుడు కూడా ఆ ఎమ్మెల్యే మీద చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే ఈ కాముని చెరువు మొత్తం కబ్జా చేసి కోట్ల రూపాయలు సంపాదించాడని అన్యాయాలను



అక్రమాలను సహించదు కాంగ్రెస్ పార్టీ అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, దినేష్, గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, సత్యనారాయణ గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మారుతి, కృష్ణవేణి, భారతమ్మ, రజిత, జోజోమ్మ, జ్యోతి, స్వరూప, తూము సంతోష్ పటేల్, ప్రకాష్ ముదిరాజ్, పులి శివ గౌడ్, ఐఎన్టీయూసీ నర్సింహా యాదవ్, శివ చౌదరి, మహేందర్, జల్లా శివ, మట్టే ప్రసన్న కుమార్, మణి, పవన్ గాండ్ల, కరికే పెంటయ్య, అరుణ్ గౌడ్, నాగి రెడ్డి, చున్ను పాషా, నయీమ్, నరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో లోకసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యమని డిఐజి సుధీర్ బాబు అన్నారు. సంగారెడ్డిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా ఇతర రాష్ట్రాలకు బార్డర్ గా ఉండటం వల్ల ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించినట్లు చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో ఎస్పి రూపేష్ పాల్గొన్నారు.





# మే 19వ తేదీన టి.డబ్ల్యూ.జే.ఎఫ్ మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ) : మే 19వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్ ) మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు నిర్వహించాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ తీర్మానించింది. నేషనల్ కౌన్సిల్ సభ్యులు వి పద్మా రెడ్డి అధ్యక్షతన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం కుషాయిగూడ లో జరిగింది. ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై నికరంగా నిలబడి పోరాటం చేసేది టిడబ్ల్యూజేఎఫ్ సంఘమే నని తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కూడా మన సంఘం అగ్ర భాగాన నిలపాలని కోరారు. మేడ్చల్ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె సలీమా మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో ఎటువంటి ఆటుపోట్లు వచ్చిన నిలబడి తట్టుకునే బలమైన సంఘం మనదేనని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాల్లోనూ నియోజకవర్గ కమిటీలు వేసి నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. మే 19వ తేదీన మేడ్చల్ జిల్లా మూడవ మహాసభలను ఎంతో ఘనంగా నిర్వహించాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యక్తుల కన్నా సంఘం ఎంతో ప్రాధాన్యత కలిగిందని అందుకే ఎప్పటికైనా సంఘం కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి మండపాక కళ్యాణ్ చక్రవర్తి గతము లో చేసిన కార్యక్రమాలను, భావష్యత్ లో చేపట్టే




కార్యకమలను వివరించారు. జిల్లా కోశాధికారి బెల్ది అశోక్ మాట్లాడుతూ భవిష్యత్తులో మనం నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యావాపురం రవి, పటేల్ నరసింహ, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి యాట రాజు, జి రోజా రాణి, కార్యవర్గ సభ్యులు జి అశోక్, శేఖర్, దొమ్మాటి కిరణ్ కుమార్, వీరేష్ ముదిరాజ్, రామచంద్రమూర్తి, దుర్గరావు, కత్బుల్లాపూర్ టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గడ్డమీది అశోక్, కార్యదర్శి శంకర్, జర్నలిస్ట్ లు మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఒక్కరోజు రాత్రి గంట పాటు లైట్లు ఆర్పండి.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమానిక్యం :దేశవ్యాప్తంగా ఈనెల 23న ఎర్త్ అవర్ నిర్వహించనున్నారు. ఎర్త్ అవర్ లో భాగంగా ఆరోజు రాత్రి 8:30 నుండి 9:30 వరకు ఒక గంటల వరకు అందరూ లైట్లు ఆఫ్ చేయాలని పర్యావరణ శాఖ కోరింది. వాతావరణం లోని మార్పులు జీవవైవిద్యానికి జరుగుతున్న నష్టాన్ని కొంతైనా తగ్గించేందుకు ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చింది కాగా. ఈట ఒకసారి దేశవ్యాప్తంగా ఎర్త్ అవర్ నిర్వహిస్తున్నారు కాబట్టి. ఈ సంవత్సరం కూడా 23 నాడు ఒక గంట పాటు ఎర్త్ అవర్ నిర్వహించి ప్రజలందరూ సహకరించాలని పర్యావరణ శాఖ కోరినది.

# సంగారెడ్డి పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పగలు వీధిలైట్లు వెలుగుతున్నాయి ఉదయం 6 గంటలకు వీధి దీపాలు ఆర్పి వేయవలసిన సిబ్బంది పట్టించుకోకపోవడంతో 24 గంటల. పాటు వీధి దీపాలు వెలుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. వీటిని ఉదయం సమయంలో ఆపివేయాలని విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు అధికారులు స్పందించి వీధిదీపాలను సాయంత్రం పూట వెలిగించి ఉదయం 6 గంటలకు ఆర్పీయాలని అధికారులకు స్థానికులు మరోసారి విన్నవించుకుంటున్నారు.



# సంగారెడ్డి జిల్లా అద్దె భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలు.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా నారాయణఖేడ్, జోగిపేట, జయరాబాద్, సదాశివపేట్, పటాన్చెరు ప్రాజెక్టుల పరిధిలో 1504 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి ఇందులో 486 అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అందులో సరియైన వస్తువులు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గవర్నమెంట్లు మారిన చిన్నారుల తలరాతలు మాత్రం మారడం లేదు అలాంటప్పుడు ప్రస్తుతం ఉన్నటువంటి గవర్నమెంట్ తగిన చర్యలు తీసుకుని సొంత భవనాలను నిర్మించాలని పలు అంగన్వాడీ టీచర్లు తెలుపుతున్నారు. అద్దె భవనాల్లో ఉన్నటువంటి అంగన్వాన్ కేంద్రాలలో పిల్లల తల్లిదండ్రులు భవన నిర్మాణం కోసం మేము కూడా సహకరిస్తామని తెలుపుచున్నారు.




# సంగారెడ్డి జిల్లా మహిళా డిగ్రీ కళాశాలకు మహర్దశ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలకు మహార్దశ పట్టుకుంది. ప్రధానమంత్రి ఉత్కృత్త శిక్ష అభినయ్ ఎన్ పథకం కింద రూ. 5. కోట్ల నిధులు కేటాయించినట్లు ఆఫీసర్ డాక్టర్ సౌందర్య జోసెఫ్ ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా 14 కళాశాలలకు నిధులు కేటాయించగా సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలకు అవకాశం దక్కిందన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వం నిధులను సద్వినియోగం చేసుకొని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో మహర్దశ మార్చుకోవాలని తెలిపారు కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థులు కలిసి కళాశాలలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. ఇలాంటి నిధులు అడుదుగా వస్తుంటాయని సంగారెడ్డి జిల్లాకు రావడం గర్వంగా ఉందన్నారు.




# గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని శ్రీ సాయి ఆదిత్య పిల్లల హాస్పిటల్ లో రేడియాలజిస్ట్ ఆల్ట్రా సండ్ సెంటర్ ప్రారంభం.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని శ్రీ సాయి ఆదిత్య పిల్లల హాస్పిటల్ లో రేడియాలజిస్ట్ ఆల్ట్రా సండ్ సెంటర్ ప్రారంభించడం జరిగింది డాక్టర్ కోటేశ్వరరావు పిల్లల వైద్య నిపుణులు మరియు డాక్టర్ సంధ్యారాణి రేడియాలజిస్ట్ వారి సాధ్యంలో ఆల్ట్రా సండ్ స్కాన్ సెంటర్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్లు మేయర్ డా: బంగి అనిల్ కుమార్, దామెర అనిల్ కుమార్, క్యాస శ్రీనివాస్, మోహన్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, రాజేష్ శర్మ సింహాచలం, చంద్రమౌళి, శేఖర్ రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాతత్పరుడు మగ్దూమ్ : మేరిగ



**ఎంఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 786 మందికి చీరలు పంపిణీ**
**ఫోటో రైటప్స్ : 20జీడీఆర్1 – మాట్లాడుతున్న మేరిగ మురళీధర్**
**20జీడీఆర్2 – మాట్లాడుతున్న మగ్దూమ్ మొహిద్దీన్**
**20జీడీఆర్3 – మాట్లాడుతున్న వైసీపీ పట్టణాధ్యక్షులు బి. శ్రీనివాసులు**
**20జీడీఆర్4 – మాట్లాడుతున్న వైసీపీ రురల్ మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి**
**నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న అతిథులు– మాట్లాడుతున్న వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి**

గూడూరు, వాస్తవ తెలంగాణ .: సేవా తత్పరుడు మగ్దూమ్ మొహిద్దీన్ అని ఎమ్మెల్సీ, వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో మహమ్మద్ ఫకృద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 786 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరిగ మురళీధర్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా మగ్దూమ్ మొహిద్దీన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. తండ్రి పేరుతో ట్రస్ట్ స్థాపించి ఆపన్నులను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఓ వైపు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూనే మరోవైపు వైసీపీ బలోపేతానికి, మైనారిటీలలో ఐక్యతకు దోహదపడుతున్నారని కొనియాడారు. సామాజిక సేవకు కోటీశ్వరులై ఉండాల్సిన అవసరం లేదని, గొప్ప మనసుంటే చాలని చక్కటి నిదర్శనం మగ్దూమ్ చేస్తున్న సేవలేనన్నారు. వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మగ్దూమ్ ను స్ఫూర్తిగా తీసుకుని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆకాంక్షించారు తనకు ఉన్నంతలో నిరుపేదలకు కోసం తరచూ ఏదో ఒకటి సేవా కార్యక్రమాలను చేస్తూనే వుంటాడని అన్నారు,భవిష్యత్తులో ఇంకా సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు. వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆపన్నులను ఉన్నంతలో ఆదుకోవాలనే తపన కలిగిన వ్యక్తి మగ్దూమ్ భాయ్ అన్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మగ్దూమ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మైనారిటీలకు మేలు చేసే ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీకి ఓటు వేసి గూడూరులో మేరిగ మురళిని ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మైనారిటీలపై ఉందన్నారు. ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసీపీ అధికార ప్రతినిధి ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో తన తండ్రి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ట్రస్ట్ తరపున క్రమం తప్పకుండా రంజాన్ మాసంలో సొంత నిధులతో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథుల చేతులమీదుగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్, బాబు రెడ్డి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎండీ. సర్తాజ్, అన్వర్ బాష, వైసీపీ మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ కాలేషా, అల్తాఫ్, షేక్ బాబు, షబ్బీర్, యస్థాని, గోల్డెన్ గౌస్, సంధాని, అబ్దుల్లా, అర్షద్, కరీముల్లా, ఇమ్రాన్, అమృద్దీన్, గయాజ్ పలువురు పట్టణ మైనారిటీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు రక్షణే మా యొక్క బాధ్యత గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి

గూడూరు, వాస్తవ తెలంగాణ : ఎన్నికల సమయంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించేందుకు వారికి రక్షణంగా మేమున్నామని గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం ఎన్నికల నియ- ౦మావళిలో భాగంగా గూడూరు రూరల్ మండలంలో కేంద్ర బలగాలుతో చెన్నూరు ,విందూరు, గ్రామ పురవీధుల్లో కవాతు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గూడూర్ రూరల్ సి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో కేంద్ర సాయిధ బలగాలతో పోలీసులు కవాతు చేశామన్నారు. పలు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ చేసామన్నారు. గ్రామాలలోని ప్రధాన రహదాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో బ్లాగ్ మార్చి కొనసాగించామన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ఆయా గ్రామాల ప్రజలకు ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల్లో ఉన్న భయందొలనను



పోగొట్టి రాజ్యాంగం ద్వారా సక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే మా యొక్క పోలీసుల లక్ష్యమని ప్రజల్లో భరోసా కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

# దళితు అభ్యున్నతితో దేశాభివృద్ధి సాధ్యం

**యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు**
**20జీడీఆర్5 – పూలబోకేలు అందిస్తున్న పాత్రికేయులు**



గూడూరు , వాస్తవ తెలంగాణ: దేశంలో అట్టడుగు స్థాయిలో ఉన్న దళితుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో అభిమానులు, విద్యార్థులు, ఫోరం సభ్యుల నడుమ రవిరాఘవేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవి రాఘవేంద్ర కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అభిమానులు, మిత్రులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోరం ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. దళితుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పాలకులు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. తనపై ఎంత అభిమానంతో పుట్టినరోజు వేడుకలు ఏర్పాటు చేసిన వారందరికీ రుణపడి ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో మా సంస్థ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎప్పుడు ఎవరికీ ఏ ఇబ్బంది కలిగినా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు అభిమానులు ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, మాకాని వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పెంచలయ్య, వెంకట రమణయ్య, మణికుమార్, అయ్యప్ప, శ్రీనివాసులు, పారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి





మేడిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్ల మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండారి రవీందర్, జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి కలెక్టర్.




సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జిల్లాలోని ప్రభుత్వ భూములు అన్ని ప్రాంతం కాకుండా సంబంధిత అధికారులు చూడాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాలు జారీ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రెవెన్యూ మున్సిపల్ ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మైనింగ్ అనుమతులకు రెవెన్యూ అధికారులు ఎల్ఓసి తప్పనిసరిగా ఉండాలని చెప్పారు ఈ సమావేశంలో ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరావుని ఘనంగా సన్మానించిన ఓబీసీ నాయకుడు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఈరోజు అనగా 20-03-2024 లితెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శ్రీ రాయల నాగేశ్వరావు గారిని వారి స్వగృహం నందు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు రాజారాంపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఈఊరి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పాలేరు డివిజన్ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి నేలకొండపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ తీగ రమణయ్య చెరువు మాదారం గ్రామ మాజీ వార్డ్ నెంబర్ యడవెల్లి శ్రీను నేలకొండపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు పరిమి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం రామగుండం లోని ఇరవై వ డివిజన్ లో ఓబీసీ సమ్మేళనం.




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)బుధవారం రోజు బీజేపీ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం రామగుండం లోని 20వ డివిజన్ లో ఓబీసీ సమ్మేళనం జరిగింది ఈ సమ్మేళన కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఓబీసీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని విశ్వకర్మ యోజన ద్వారా బీసీ కులాలలోని చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా లోన్స్ ప్రవేశపెట్టారని దేశంలోని ప్రతి పేదవాడికి వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు నేడు భారత దేశం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ డిజిటల్ లావాదేవీలలో నెంబర్ వన్ స్థానంలో ఉందని పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ కల్పించారని రానున్న సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు సాధించి మోదీ గారు మూడవసారి ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారని వారు పేర్కొన్నారు బీజేపీ రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక,జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్టల్ నగర్ జోన్ మండల అధ్యక్షులు అద్దురి రాజేష్,నాయకులు సల్ల వేణు రెడ్డి,కొలిపాక విజయలక్ష్మి,దుబ్బసి లక్ష్మణ్ మండల ప్రజలు పాల్గొన్నారు

# కె.వి రత్నంకు నివాళులర్పించిన వైసీపీ రూరల్ అభ్యర్థి ఆదాల. కెవి రత్నం పార్థివ దేహాన్ని సందర్శించించిన ఆదాల, వేణుంబాక, కొండ్రేడ్డి.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జి ): ప్రముఖ విద్యావేత్త, స్నేహశీలి రత్నం విద్యాసంస్థల ఫౌండర్ కె.వి రత్నం బుధవారం ఆకస్మిక మరణం చెందారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని హరనాథపురంలోని కె.వి రత్నం నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి తదితరులు కె.వి రత్నం పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ప్రముఖ విద్యావేత్త కె.వి రత్నం మరణించడం అత్యంత బాధాకరమని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. కె.వి రత్నం కుమా- రులైన కే వేణుగోపాల్, డాక్టర్ కే కిషోర్ లను ఓదార్చి వారికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కె.వి రత్నం పార్థివ దేహానికి నివాళులర్పించిన వారిలో స్థానిక కార్పొరేటర్ టి అశోక్ కుమార్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దారా వంశి

# అంగ రంగ వైభవంగా కొటార్మూర్ హనుమాన్ మందిర ప్రారంభోత్సవం

**ప్రారంభోత్సవానికి హాజరైన హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామీజీ**
**–హనుమాన్ మందిరం ముందు గజ స్థంభం ఏర్పాటు**
**–అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



ఆర్మూర్ మార్చ్ 20, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్ లో గల హనుమాన్ మందిరం లో గత మూడు రోజుల నుంచి ఎంతొ భక్తి శ్రద్ధలతో నూతన హనుమాన్ మందిర ప్రారంభోత్సవం జరిగింది. కోటార్మూర్ హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామీజీ మంగళవారం, బుధవారం రోజు హాజరయ్యారు. ఈ సందర్భంగా హంపి స్వామీజీని హనుమాన్ ఆలయానికి గ్రామంలో గల రమా సత్యనారాయణ స్వామి మందిరం నుండి గ్రామంలోని మహిళా మణులు మంగళ హారతులతో హంపి స్వామీజీని ఊరేగింపుగా గ్రామంలో గల హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవ మందిరానికి తీసుకురాగా, హంపి స్వామీజీ కాలినడకన మందిరానికి కలిసి వచ్చారు.ప్రారంభోత్సవ మందిర ప్రాంగణం లోనికి ప్రవేశించిన హంపి స్వామీజీ తొలుత మందిరంలో ప్రతిష్టించనున్న విగ్రహాలను, ధ్వజస్తంభ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున మహిళలు కుంకుమార్చన హంపి స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామీజీ శ్లోకాలు, ప్రవచనాలతో మంగళవారం రాత్రి కొటార్మూర్ హనుమాన్ ఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. ఈ సందర్భంగా హంపి విరపాక్ష విద్యారణ్య స్వామి.. కుంకుమార్చన చేస్తున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు నిండైన అమ్మతనం ఉట్టిపడేలా సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలన్నారు. మహిళలు నిండైన అమ్మతనం ఉట్టిపడేలా నుదుటిన కుంకుమ పెట్టుకోవాలని, చేతులకు గాజులు ధరించాలని, తలలో పూలు పెట్టుకోవాలని అన్నారు. పుట్టినరోజు వేడుకల్లో క్యాండిల్స్ దీపాలను ఆర్పడం ఏం పద్ధతి అని స్వామీజీ అన్నారు. బుధవారం ఉదయం హనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆలయంలో విగ్రహాలను పున: ప్రాణ ప్రతిష్ట చేశారు.ఆలయంలో ధ్వజస్తంభాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్టించారు. అనంతరం అశేషంగా హాజరైన భక్తజన బాంధవులకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు భారీ ఎత్తున ఏర్పాటు చేసిన స్వామివారి అన్న ప్రసాదాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గోపికృష్ణ, రాజు ,గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు ఇట్టేడి గంగారెడ్డి, గడ్డి కార్తీక్, జామ గోని తిరుపతి గౌడ్, గోపిడి సంజీవరెడ్డి, కుంట విద్యాసాగర్ గౌడ్, లక్కారం మదన్, లింబాద్రి, నక్క మహేష్ , రాజ గంగారం, సాంబారు స్వామి, తదితరులు, పూజారులు రమేష్, సాయిలు గౌడ్, అటెండర్ నక్క సాయన్న పాల్గొన్నారు.

## దేవస్థానం వార్షికోత్సవంలో పాల్గొన్న శివరామకృష్ణ దంపతులు



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

సుధనం కూసుమంచి: తిరుమలాయపాలెం గ్రామంలో నిర్వహించిన సీతా సమేత కోదండరామ దేవస్థాన ప్రథమ వార్షిక మహోత్సవ సందర్భంగా కుటుంబ సమేతంగా పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ దంపతులు పీటల మీద కూర్చొని సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు అనంతరం శివరామకృష్ణ గారు

## గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్కు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకుల కణతం నాగయ్య



కూసుమంచి వాస్తవ తెలంగాణ: రాయల నాగేశ్వరరావు గారికి శుభాకాంక్షలు తెలియజేసిన జుజ్జులరావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనతాల నాగయ్య రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావు గారిని వారి నివాసంలో కణతాల నాగయ్య గారు, శేఖర్ రెడ్డి, జిల్లపల్లిఉప్పయ్య ,మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా

## విద్య కాషాయకారణకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం



వాస్తవ తెలంగాణ కూసుమంచి :విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం మార్చి 23న భగత్ సింగ్ 93వ వర్ధంతి సభలను విస్తృతంగా జరుపుదాం ఎన్ వి రాకేష్ పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి 23 ఏళ్ళ వయసులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్, ల 93 వ వర్ధంతి సందర్భంగా విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా జరపాలని పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం కామ్రేడ్ రాయల రాయల వెంకట్ నారాయణ భవనంలో జరిగిన పి డి ఎస్ యు,పి వై ఎల్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.దేశంలో, రాష్ట్రములో ఉపాధి లేక యువత నిరుద్యోగం తో అల్లాడిపోతుంటే ఉపాధి అవకాశాలు కలిపించకుండా ఉన్న ప్రభుత్వ సంస్థలు అన్ని అమ్ముకుంటు నిరుద్యోగులను రోడ్డు మీదకు లాగి దేశభక్తి ముసుగు, ఉగ్రవాదం బూచి అనే ట్యాగ్ లు మేడలో వేసి విద్వేషాలు రెచ్చగొడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.గడిచిన పదేళ్ల కాలం లో దేశం అభివృద్ధి చేయకపోగా ఒక వైపు రైతంగా నల్ల చట్టాలు చేసి బడా పారిశ్రామిక, కార్పొరేట్, గుత్త పెట్టుబడి దారులకు దేశాన్ని అమ్ముతు ప్రజనాడిని దారి మల్లించేందుకు మత విద్వేషలు రెచ్చగొట్టే %జూూా,చీ=జ% చట్టాలను తీసుకొస్తున్నారు వీటికి వ్యతిరేకం గా, నూతన జాతీయ విద్యా విధానం -2020 రద్దుకై , పౌరసత్వ సవరణ బిల్లుకు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కై హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా గ్రామ గ్రామాన వాడవాడనా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కుసుమోహన్ రెడ్డి డివిజన్ కార్యదర్శి మామిడాల వెంకటేష్ డివిజన్ నాయకులు పరికపల్లి మధు తోకల సంపత్, మాలాది ఉపేందర్ రావు, గుడిచుట్టు రాజేష్ పి డి ఎస్ యు ,పి వై ఎల్ నాయకులు రేపాకుల శ్రీకాంత్, ధనియాకుల కార్తీక్, గుర్రం శేఖర్, తాళ్లపల్లి నర్సయ్య, గోకినపల్లి బోస్, పరికపల్లి సురేష్,దొంతగాని మహేష్, రామిండ్ల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కులకై కడదాక పోరాడిన తిరందాసు గోపి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :కార్మికుల హక్కుల కోసం కడవరకూ పాటుపడిన నాయకుడు తిరందాసు గోపి అని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సిఐటియు ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ జిల్లా కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతి సందర్బంగా పులమాల వేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ తిరందాసు గోపి చిన్నతనం నుండే విద్యార్థి ఉద్యమంలో భాగస్వామ్యమయి రామన్నపేట డివిజన్ లో అనేక పోరాటాలకు సారద్యం వహించారన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. గ్రామసేవకులు, హమాలీ, భవన నిర్మాణం, అంగన్ వాడీ వంటి రంగాల సమస్యలపై దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించారన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలని,రైతు,కూలీల సమస్యలపై ప్రజలను కూడగట్టి పాలకులపై ప్రశ్నలవర్షం కురిపించాడన్నారు. కార్మికులపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే గోపికి మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నాగటి ఉపేందర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌరిగె సోములు,జిల్లా కమిటి



సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,బందెల భిక్షం,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,భూడిద భిక్షం,భీంపాక ప్రశాంత్,గట్టు నర్సింహ్మా,తుర్కపల్లి నరేష్,గంటెపాక శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల వేతనాలు అందివ్వాలి : కల్లూరి మల్లేశం



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లయిస్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో సూపరిండేంట్ డా.వీరన్నకు వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జి.వో ప్రకారం 15600 రూ .అందివ్వాల్సి ఉండగా ఏజన్సీ నిర్వాహకులు కేవలం 1150రూ. మాత్రమే అందివ్వడం జరుగుతుంది. మిగతా వేతనం అందించడంలేదని అన్నారు. ఖీళీగా ఉన్న పారిశుద్య కార్మికులను భర్తిచేయాలని. యూనిఫాం,షూ అందివ్వాలని అన్నారు. పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గౌరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం,పారిశుద్య కార్మికులు భింపాక నాగేశ్వర్, నారపాక రాజ్ కుమార్, గాదె యాదమ్మ, శేఖర్, యాదమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ఈతల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి పార్లమెంటు బీజేపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా మౌలాలి డివిజన్ లోని ఓల్డ్ సఫిల్ గుడా భజన మండలి, షఫీ నగర్, గాంధీ నగర్ లలో బుధవారం అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజేంద్రకి శుభాకాంక్షలు తెలియజేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోహన్ యాదవ్, శివ, కిరణ్, బిజెపి శీను, జహంగీర్,నటరాజ్,శివ

## సాయిబాబాకి ప్రత్యేక అలంకరణ



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజిగిరి ఆనంద్‌బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలోని సాయిబాబా ఆలయము నందు సాయిబాబాకి ఫల నీరాజనం జరిగినది. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ ఫలములతో అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారి సత్య పండిట్.ఈ సందర్భంగా సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ వారు మాట్లాడుతూ దేవాలయము నందు ప్రతి నెల పూర్ణిమ నాడు శ్రీ సత్యనారాయణ వ్రతం కూడా నిర్వహించబడును పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి వ్రతంలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షుడు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పండితాపురం జాతరలో అనుదానం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: పండితాపురం జాతరలో మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాయల నాగేశ్వరావు పండితాపురం లో జరుగుతున్న జాతర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, కామేపల్లి ఎస్సై ప్రవీణ్ రెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుపోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపుడి విఠల్ రావు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి కొమ్మి నేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి సత్కరించారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. ఈరోజు అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనున్న సందర్భంగా జాతరలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోడెపుడి విఠల్ రావు తన సొంత ఖర్చులతో, వితరణతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేసి ప్రశాంతంగా జరిపారు. ఈ దైవ సన్నిధిలో ఎలాంటి గొడవలు



కాకుండా ప్రశాంతంగా స్వామి వారి కళ్యాణం జరుపుకోవాలని, ఏసిపి తిరుపతిరెడ్డి సూచించారు . దగ్గరుండి మల్లి బాబు యాదవ్ పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, తోటకూరి భద్రయ్య చల్ల మల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు,దొడ్ల వేణు, తొండల ముత్తయ్య బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆర్మూర్ మార్చ్ 20, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ ఆలయాలలో పూజలు చేసి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు.బోర్గం, ఉమ్మెడ, నాందిపెట్ గ్రామానికి చెందిన నిజామాబాద్ లో రక్తదానం చేశారు.నందిపెట్ ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి అధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఆలూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గిరీష్ అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఆర్మూర్ బీజేపీ అసెంబ్లి కన్వీనర్ పాలెపు రాజు, బీజేవైఎం నాయకుడు సాయి ఆధ్యర్యంలో అంకాపూర్ లాలన వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు , మక్లూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ అధ్వర్యంలో కేక్ కట్ జన్మదిన వేడుకలు చేయడం జరిగింది

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ :పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. నాయుడుపేట మైదానంలో జరుగుతున్న ఈ పోటీలను నాయుడుపేట యూత్ బాధ్యులు జి.సాయి, పి.సాయి, ఏసు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడం జరుగుతోందని హామీ ఇచ్చారు. ఇందుకోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి నాయక్, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, అజ్మీరా కిశోర్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జామ్దర్స్ టీ సెంటర్ ను ప్రారంభించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లో జామ్దర్స్ టీ సెంటర్ ను ప్రారంభించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నిర్వాహకులు సురేష్, ఈశ్వర్, సునంద రావు, లక్ష్మి, రేవతి, కాంగ్రెస్ నాయకులు వేంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతిష్ కుమార్, వైనాల ప్రవీణ్, ఫరీద్, రాంచందర్, బి కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఎస్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయము అందించిన బానోత్కోట్యనాయక్ యూఎస్ఏ



కూసుమంచి వాస్తవ తెలంగాణ : కూసుమంచి గ్రామానికి చెందిన పసల రాములు(75) పసల ఎలమంచమ్మ(73) ఈ ఇద్దరూ మూడు నాలుగు సంవత్సరాల కిందటి నుంచి పక్షవాతంతో కాలు చేయి పడిపోయి ఇల్లు గడవని పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారు .. వీరికి బానోత్ కోట్యా నాయక్. 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.. ఈ ఆర్థిక సాయంతో వారికి నిత్యవసర వస్తువులు కొనిపించడం జరిగింది... ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ సర్పంచ్ భద్రం గారు మరియు కాంగ్రెస్ యూత్ లీడర్ జనార్ధన్ గారు మరియు ధర్మ తండ పంచాయతీ సెక్రెటరీ బానోత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన కూనూరు ఆంజనేయులు ప్రథమ కుమార్తె వివాహ వేడుకల్లో వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బద్దుల నరసింహ కూనూరు రాజు కూనూరు బక్కులు బద్దుల రాజు బత్తుల సుదర్శన్ బి ఎన్ యాదవ్ ఎస్కే మోయిన్ బైక్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028